క్లుప్తంగా

ధ్యానంతో దీర్ఘాయుష్షు..



యోగా, ధ్యానం ఆవశ్యకతను తెలిపే ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సాధకులు

పాలకొండ రూరల్: ధ్యానంతో దీర్ఘాయుష్షు సొంతం చేసుకోవచ్చని శిక్షకుడు జి.జనార్దనరావు అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని శనివారం స్థానిక రుషీ శిక్షణాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాధకులచే ధ్యానం చేయించి అందులో అనుభూతిపై అవగాహన కల్పించారు. మన దేశంలో పుట్టిన ధ్యాన ప్రక్రియ నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందుతోందన్నారు. భారతీయ సనాతన విద్యలో ఒకటైన ధ్యానం ఆవశ్యకతను గుర్తించి ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలు బాధాకరం

● కాంగ్రెస్ నాయకుడు అడ్డాకుల చిన్నారావు



గుమ్మలక్ష్మీపురం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై బీజేపీ అగ్రనేత, కేంద్ర హోమ్ శాఖా మంత్రి అమిత్‌షా ఇటీవల చేసిన వ్యాఖ్యలు బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కురుపాం నియోజకవర్గ కో ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అమిత్ షా అధికార గర్వంతో అంబేడ్కర్ అస్తిత్వాన్ని దిగజార్చేలా మాట్లాడారని మండిపడ్డారు. ఇప్పటికైనా దేశ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలన్నారు.

విద్యార్థులకు మెరుగైన బోధన

● డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సూర్యప్రకాష్

గరుగుబిల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని హైదరాబాద్ కేర్ ఆస్పత్రి గుండె చికిత్స వైద్య నిపుణుడు గుల్ల సూర్యప్రకాష్ అన్నారు. మండలంలోని రావుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. పిల్లల్లో చెడు ప్రవర్తన గమనిస్తే తక్షణమే ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ప్రతి ఏటా రూ. 5 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో సర్పంచ్ బి. మహేశ్వరావు, హెచ్‌ఎం బి. జోషఫ్, మాజీ సర్పంచ్ జి. కాశినాయుడు, ఉపాధ్యాయు లు జి.శంకరరావు, బి.రవికుమార్, బి. శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

● రెండో అదనపు జిల్లా జడ్జి ఎస్.దామెదరరావు



మాట్లాడుతున్న లీగల్ సర్వీసెస్ అధ్యక్షుడు దామోదరరావు

కొమరాడ: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రెండో అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ అధ్యక్షుడు ఎస్.దామెదరరావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ మహిళా కమిషన్ – జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మహిళలను జాగృతం చేసేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గృహహింస, వరకట్నం వేధింపులు, మహిళల అపహరణ, యాసిడ్ దాడులు, మానభంగాలు జరగకుండా మహిళకు రక్షణగా ప్రభుత్వం పటిష్ట చట్టాలు రూపొందించిందన్నారు. ర్యాగింగ్ పేరిట వేధిస్తే ధైర్యంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.సౌమ్య జాస్పిన్, రిసోర్స్‌పర్సన్ టి.జోగారావు, ఎం.స్రవంతి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.వెంకటరావు, జిల్లా లేబర్ అధికారి వెంకటేశ్వరరావు, ఎస్సై నీలకంఠం, ఎంపీడీఓ మల్లికార్జునరావు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

వట్టిగెడ్డ ప్రాజెక్ట్ చైర్మన్‌గా సత్యంనాయుడు



చైర్మన్‌గా ఎన్నికైన సత్యంనాయుడుకు ఎంపిక పత్రాన్ని అందజేస్తున్న ఇరిగేషన్ ఏఈ జీవీ రఘు

జియ్యమ్మవలస: మండలంలోని రావాడ వట్టిగెడ్డ ప్రాజెక్ట్ చైర్మన్‌గా మూడడ్ల సత్యంనాయుడు ఎన్నికైనట్లు ఇరిగేషన్ ఏఈ జీవీ రఘు తెలిపారు. వట్టిగెడ్డ ప్రాజెక్ట్ కింద ఎన్నికైన తొమ్మిది మంది అధ్యక్షులలో మెజార్టీ అభ్యర్థులు సత్యంనాయుడును ఎన్నుకోవడంతో శనివారం జరిగిన చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవమైందన్నారు. ఉప చైర్మన్‌గా ముంజేటి ప్రసాద్ ఎన్నుకున్నారు.



పాలకొండ: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు



కురుపాం: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



గుమ్మలక్ష్మీపురం: మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జన హృదయ విజేత..
జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు

● వాడవాడలా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు
● సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన నాయకులు, కార్యకర్తలు

పాలకొండ:

వైఎస్సార్‌సీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆధ్వర్యంలో జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటంతో ఉన్న కేట్ కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎం. సింగుపురంలో రణస్థలం రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామస్తులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ.. పేదల కోసం సంక్షేమ పథకాలు చేపట్టిన జగన్ మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలమల మన్మధరావు, పాలకొండ, వీరఘట్టం మండల కన్వీనర్లు కనపాక సూర్యప్రకాశరావు, దమలపాటి వెంకటరమణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనం గుండెల్లో చెరగని ముద్ర ..

పాలకొండ రూరల్: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోరి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎం. సింగుపురం సర్పంచ్ రణస్థలం రమాదేవి అన్నారు. జన్మదినోత్సవంలో భాగంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రణస్థలం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కోటిపల్లి గ్రామానికి చెందిన సింగంవలస విజయ్‌కుమార్ స్వతహాగా జగనన్న అభిమాని. ఈయన ప్రస్తుతం రష్యాలో ఉంటున్నారు. దేశం దాటి వెళ్లినా తమ అభిమాన నాయకుడి పుట్టినరోజును సహచరులతో ఘనంగా జరుపుకున్నారు.

చినమేరంగిలో..

జియ్యమ్మవలస: వైఎస్సార్‌సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, మాజీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో చినమేరంగిలోని వారి స్వగృహంలో జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పుష్పశ్రీవాణి మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో జగనన్న పాలన ఎలా సాగిందో చూశామని.. ప్రస్తుత కూటమి పాలన ఎలా సాగుతుందో చూస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు అవుతున్నా సూపర్ సిక్స్‌పై హామీలపై దృష్టి సారించలేదని ఎద్దేవా చేశారు. పరీక్షిత్‌రాజు మాట్లాడుతూ.. మోసపూరిత హామీలిచ్చిన వ్యక్తిని గెలిపించుకున్నందుకు ప్రజలందరూ బాధపడుతున్నారన్నారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జి. సంపత్‌కుమార్, నాయకులు బలగ వెంకటరమణ, లోలుగు నారాయణరావు, కోఆప్షన్ మెంబర్ శివప్రసాద్ బ్రహ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జియ్యమ్మవలస: పరీక్షిత్‌రాజుకు కేక్ తినిపిస్తున్న పుష్పశ్రీవాణి



పాలకొండ రూరల్: ఎం.సింగుపురంలో జగనన్న జన్మదిన వేడుకల్లో గ్రామస్తులు, యువత

ఘనంగా..

సీతంపేట: వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బి.ఆదినారాయణ కేక్ కట్ చేసి అందరికి పంచారు. జై జగన్, జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుండంగి సరస్వతి, సర్పంచ్‌లు ఆరిక కళావతి, ఎస్.సుశీల, బి.తిరుపతిరావు, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్, గణేష్, పార్టీ నాయకులు హిమరక మోహనరావు, నిమ్మక కాంతారావు, కొండగొర్రి భాస్కరరావు, వెంకీ, నిమ్మక కృష్ణ, ఎస్.మహేష్, తవిటిరాజు పాల్గొన్నారు.

వీరఘట్టంలో..

వీరఘట్టం: వైఎస్సార్‌సీపీ అధినేత జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. వండువలో కేట్ కట్ చేసి మతాబులు కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు హాజరై జగన్ మోహన్‌రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అలాగే వీరఘట్టం ప్రధాన రహదారిలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు పొట్నూరు లక్ష్మణరావు, వండువ సర్పంచ్ మిడితాన కళ్యాణి, జిల్లా మహిళా కార్యదర్శి నల్లబిల్లి సుహాసిని, చిదిమి సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, భోగి మణి, శంభాన శ్రీను, మదన్ పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురంలో..

గుమ్మలక్ష్మీపురం: మండల కేంద్రంలోని ఓ కల్యాణమండపంలో ఎంపీపీ కుంబురుక దీనమయ్య ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీలు నిమ్మక లక్ష్మణరావు, శేఖర్, నాయకులు గోరిశెట్టి గిరిబాబు, బి.నాగు, నిమ్మక గోపాల్, జె. వెంకటరావు, బీఎల్, సర్పంచ్‌లు బి. గౌరీశంకరరావు, బి.సూర్యం, ఆర్‌ఎస్ చైతన్యప్రవంతి, వైస్ సర్పంచ్ కిశోర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి అందరికీ పంచి పెట్టారు.

జగనన్న ప్రజల హృదయాల్లో ఉన్నాడు ..

భామిని: జగన్ మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. పార్టీ నాయకులు కొత్తకోట చంద్రశేఖర్, మేడిబోయిన చలపతి, సర్పంచ్ జామి ప్రభాకర్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తోట సింహాచలం, బోనగడ్డి ధర్మారావు, బోదెపు శ్రీనివాసరావు, గెల్లంకి రమేష్, కొత్తకోట ఆంజనేయులు, దామెదర కంఠయ్య, బొడ్డేపల్లి ప్రసాద్, వలరౌతు చిరంజీవులు, రొక్కం బద్రి, మలగాం కృష్ణ, వడ్డివాడ తిరుపతి, గేదెల మోహన్, కార్యకర్తలు, అభిమానులున్నారు.

కొమరాడలో..

కొమరాడ: మండల కేంద్రమైన కొమరాడతో పాటు మాదలింగి గ్రామాల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వనర్ ద్వారపురెడ్డి జనార్దనరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ నంగిరెడ్డి శరత్‌బాబు, నాయకులు కె. మల్లేశ్వరరావు, కెంగువ పోలినాయుడు, పప్పల గోపాలకృష్ణ, దాసరి శ్రీధర్, పైల వెంకటి రమణ, ఎస్.సింహాచలం, చిన్న సుధ, చోడి ఆనంద్, తదితరులు పాల్గున్నారు .

సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌దే..

గరుగుబిల్లి: పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని మండల కన్వీనర్ ఉరిటి రామారావు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. వేడుకల్లో నాయకులు కె.ఇందుమతి, అంబటి గౌరునాయుడు, తెర్లి ఎల్లంనాయుడు, బాణాల సురేష్‌కుమార్, రౌతు రామినాయుడు, బొబ్బిలి సింహాచలంనాయుడు, ఎం.అప్పారావు, కె.అచ్యుతరావు, ఎస్. శ్రీనివాసరావు, డి.జోజి, శ్రీరామ్ తదితరులున్నారు. మండలంలోని రావివలసలో జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా సర్పంచ్ బి.అప్పడు, ఉపసర్పంచ్ జి.పద్మావతి, తదితరులు కేక్ కట్ చేశారు.

కురుపాంలో...

గుమ్మలక్ష్మీపురం(కురుపాం): కురుపాం మండల కేంద్రంలోని రావాడ జంక్షన్ వద్ద గల వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపీపీ శెట్టి పద్మావతి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు షేక్ నిషార్, జెడ్పీటీసీ సభ్యురాలు జి.సుజాత, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, మండల కన్వీనర్ ఐ.గౌరీశంకరరావు, వైస్ ఎంపీపీ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



పాలకొండ రూరల్: రష్యాలో జగనన్న పుట్టిన రోజు వేడుకల్లో కోటిపల్లి వాసులు



వీరఘట్టం: వండువలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



కొమరాడ: మాదలింగిలో వృద్ధులకు దుప్పట్లు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సీతంపేట: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ బి.ఆదినారాయణ, వైస్ ఎంపీపీ సరస్వతి, పార్టీ నేతలు



భామిని: బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గరుగుబిల్లి: రావివలసలో జగన్ మోహన్‌రెడ్డి జనదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

నిండా మునిగిన రైతులు



పాలకొండ రూరల్: పాలకొండ మండలంలో పూర్తిగా నీట మునిగిన అపరాల పంట

● అపరాల పంట గంగ పాలు

పాలకొండ రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గడిచిన మూడు రోజులుగా వర్షాలు కురిశాయి. దీని ప్రభావంతో వరి రైతులతో పాటు అపరాలు సాగు చేస్తున్న అన్నదాతలు కూడా నిండా మునిగారు. సున్నితమైన వాతావరణంపై ఆధారపడి పండే మినప, పెసర ప్రస్తుతం మెక్క పూత దశలో ఉంది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంట పొలాల్లో నీరు చేరింది. 48 గంటలుగా మొక్కలు నీటిలో ఉండిపోవడంతో చనిపోయే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. మరికొందరు రైతులు పంటను కాపాడుకునేందుకు యూరియా, పొటాష్ ఇసుకలో కలిపి పైపాటుగా పిచికారీ చేశారు.



భామిని: ధాన్యం కుప్పలపై వేసిన టార్పాలిన్లు

తడిచిన ధాన్యం..

భామిని: వరస వర్షాలకు నూర్పులు చేసిన ధాన్యం కూడా పూర్తిగా తడిచిపోయాయి. మండలంలోని బత్తిలి, కాట్రగడ, బొమ్మిక, గురండి, నేరడి, బిల్లుమడ, సింగిడి, భామిని గ్రామాల పరిధిలో కళ్లాల్లో ఉంచిన ధాన్యం బస్తాలు పూర్తిగా పాడైపోయాయి. తడిచిన ధాన్యం కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

విద్యార్థికి గాయాలు..

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని కొత్తగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదుతువున్న విద్యార్థి బిడ్డిక సుశాంత్ పై ఓ వ్యక్తి దాడి చేయడం వల్ల గాయాలయ్యాయి. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ నెల 13న సుశాంత్ తన స్నేహితులతో కలిసి ఆశ్రమ పాఠశాల సమీపంలో ఉన్న తోటలో ఉసిరి కాయలు ఏరేందుకు వెళ్లగా.. ఆ చెట్ల యజమాని రావడం చూసి స్నేహితులు పారిపోగా..సుశాంత్ దొరికిపోయాడు. ఆ వ్యక్తి సుశాంత్‌ను చెట్టుకు కట్టేసి కొట్టడంతో గాయాలపాలయ్యాడు. అనంతరం విడిచిపెట్టడంతో సుశాంత్ స్వగ్రామమైన కురుపాం మండలంలోని వలసబల్లేరుకు వెళ్లి తల్లిదండ్రులు కళావతి, జీవన్‌కుమార్‌కు చెప్పాడు. దీంతో పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. ఈ విషయమై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎల్విన్‌పేట పోలీసులు తెలిపారు.

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

గుమ్మలక్ష్మీపురం: ప్రభుత్వ యాజమాన్యానికి చెందిన విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు మోసకారులని సామాజిక మాధ్యమాల్లో పంచాయతీరాజ్‌కు చెందిన కొందరు ఉపాధ్యాయులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని.. ఇది తగదని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీపీటీ) మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి బీఎస్‌కే సంజీవి, అధ్యక్షుడు కేవీ సత్యనారాయణ, నాయకుడు మూటక భాస్కరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే లీగల్‌గా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం



పాలకొండ రూరల్: గణిత శాస్త్ర ఆవశ్యకత వివరిస్తున్న డిప్యూటీ డీఈఓ కృష్ణమూర్తి, తదితరులు



గుమ్మలక్ష్మీపురం: మ్యాథ్స్ డేలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

పాలకొండ రూరల్:

నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ పి.కృష్ణమూర్తి సమాజంలో, విద్యారంగంలో గణిత శాస్త్ర ఆవశ్యకతను వివరించారు. గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజం జన్మదిన వేడుకలు ఒక రోజు ముందుగా పాఠశాలలో చేపట్టారు. రామనుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మీసాల సూర్యనారాయణ, ఉపాధ్యాయులు బౌరోతు శంకరరావు, అప్పారావు, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

భయం వీడాలి..

గుమ్మలక్ష్మీపురం: లెక్కలంటే విద్యార్థులు భయం వీడాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మ్యాథ్స్ అధ్యాపకురాలు జి.తులసి అన్నారు. ఈ నెల 22న మ్యాథ్స్ డేను పురస్కరించుకుని శనివారం రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇష్టంతో సాధన చేస్తే మ్యాథ్స్‌లో చరిత్ర సృష్టించగలమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీవాణి, వి.కల్పన, తదితరులు ఉన్నారు.

వెంకన్నను దర్శించుకున్న భక్తులు

గరుగుబిల్లి: తోటపల్లి వేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్లను వందలాది మంది భక్తులు శనివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వేకువజాము నుంచే బారు లు తీరి స్వామిని దర్శించుకున్నారు. అలాగే పుట్టుదేవుని వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టి, పలువురు తలనీలాలు సమర్పించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదానంలో భక్తులు పాల్గొని స్వామి ప్రసాదం స్వీకరించారు.

సందర్శన..



ఐటీడీఏ ఆధ్వర్యంలో వైటీసీలో నిర్వహిస్తున్న గర్భిణుల వసతిగృహాన్ని డీఎంహెచ్‌ఓ విజయపార్వతి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం, వైద్యసేవలపై ఆరా తీశారు. గర్భిణులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. – సీతంపేట

లింగ ఆధారిత హింసపై అవగాహన..



లింగ ఆధారిత హింసపై గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం మండల టీమ్ లీడర్ గణేష్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. లింగ ఆధారిత హింస అనేది అత్యంత విస్తృతమైన మానవ హక్కుల ఉల్లంఘన అని తెలిపారు. చిన్న పిల్లలు, మహిళలపై జరుగుతున్న దాడులు, హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ శోభ, ఎంటీలు జి.నిర్మలాదేవి, నరసింహ, గౌరి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీవరం, అధ్యాపకులు పాల్గొన్నారు. – గుమ్మలక్ష్మీపురం